ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg. H. 309
Largest Circulated Telugu Daily Published From The Capital

కందిపొడి
GUN POWDER
READY MIXED
MFG. LAL PRODUCTS.
GANDHIWARD VIJAYAWADA-3
ఆంధ్రప్రదేశ్‌లో అన్ని చోట్ల ఏజంట్లు కావలెను
NAVIN
(R-4407)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

వివాహములకు
బనారస్, కంచి, ధర్మవరం, గద్వాల, వెంకటగిరి, చీరలు ఇతర రకాల వస్త్రములకొరకు సందర్శించండి
జి-అచ్యుతం
పత్తర్‌గట్టి-హైదరాబాద్. P.No. 45303

సంపుటి 8 : సంచిక 194 * సికిందరాబాద్ 18—4—1968 గురువారం * 4 పేజీలు: 12 పైసలు

రాష్ట్రానికి కేంద్ర ఆర్థికసహాయం హెచ్చించాలని అభ్యర్థన

ప్రధాని ఇందిరాగాంధీకి ఆంధ్ర ప్రదేశ్ పార్లమెంటు సభ్యుల మెమొరాండం

ప్రధాని కోసిగిన్ రావల్పిండి రాక

రావల్పిండి, ఏప్రిల్ 17 (రాయిటర్)
అధికార హోదాలో పర్యటనకై సోవియట్ ప్రధాని కోసిగిన్ నేడు ఇక్కడికివచ్చారు. నిన్న ఆయన మాస్కోలో బయలుదేరి తజకిస్తాన్ మీదుగా ఇక్కడికి వచ్చారు. సోవియట్ ప్రధాని పాకిస్తాన్‌లో పర్యటనకు రావడానికే ప్రాధాన్యం.

ఆయుధ సహాయం, సాంకేతిక సహకారం అయూబ్‌తో ఆయన చర్చలలో ప్రాధాన్యం వహిస్తాయి.

రాజకీయ ఖైదీల విడుదలకై ఫ్రంట్ ఉద్యమం

కలకత్తా, ఏప్రిల్ 17 (పి.టి.ఐ)
బెంగాల్‌లో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిర్బంధించిన రాజకీయ ఖైదీల విడుదలకోసం ఐక్యసంఘటన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించడానికి నిర్ణయించినది.

హోటల్ అభివృద్ధి రుణనిధి ఏర్పాటుకు మంత్రివర్గ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17
వినోదయాత్రా మంత్రిత్వశాఖ ప్రతిపాదించిన హోటల్ అభివృద్ధి రుణనిధిని 5 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేయడానికి కేంద్రమంత్రివర్గంఆమోదించినది

ఆయేటికాయేడు కేటాయింపులు క్షీణించడంతో అభివృద్ధి పథకాలు నిలిచిపోతున్నట్టు వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పి టి ఐ)
ఆంధ్రప్రదేశ్ కుచెందిన పార్లమెంటు సభ్యుల అఖిలపక్ష ప్రతినిధి వర్గం మొకటి నేడు ప్రధానిని కలుసుకొని రాష్ట్రానికి కేంద్రం హెచ్చునిధులు కేటాయించాలని కోరారు

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఈ యేడు రాష్ట్ర కేటాయింపులో 27 కోట్లు తగ్గించినదని ప్రతినిధివర్గం ప్రధానికి సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నది. 1967–68 సంవత్సరంలో 57.50 కోట్లు కేటాయించగా ఈ యేడాది 27 కోట్లు మాత్రమే కేటాయించారు. 1965–66 సంవత్సరంలో రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన నిధులు 68 65 కోట్లు. అప్పటినుండి యేటా క్రమంగా కేంద్ర సహాయాన్ని తగ్గించి వేస్తున్నారని ఆంధ్ర పార్లమెంటు సభ్యులు ప్రధానికి ఫిర్యాదు చేసారు.

కేంద్ర సహాయం తగ్గింపువల్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిలిపి వేయవలసి వచ్చిందని, తత్ఫలితంగా 2950 మంది ఇంజనీర్లను ఉద్యోగాలనుండి తొలగించవలసి వచ్చినదని మెమొరాండంలో పేర్కొన్నారు.

ప్రతినిధివర్గంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ వి. వెంకటసుబ్బయ్య ఇండిపెండెంట్ వర్గం నాయకుడు శ్రీ చెన్నేటి విశ్వనాథం ఇంకా ఇతరులు ఉన్నారు.

హెచ్చు నిధులు కేటాయించక పోవడానికి కారణం అసలు కేంద్రానికే పరిపోను నిధులు అందుబాటులో లేకపోవడమని ప్రధాని ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు చెప్పారు. అయినా ఆంధ్రప్రదేశ్ అభ్యర్థనను సానుభూతితో పరిశీలించగలనని ప్రధాని హామీ ఇచ్చారు. కొన్ని రాష్ట్రాలకల వరుసగా ప్రతి యేటా తక్కువ నిధులు లభిస్తున్నాయని అరాష్ట్రాల అవసరాలకు కేంద్రం చూడవలసి ఉంటుందని కూడా ప్రధాని అన్నారు.

కేంద్ర సహాయంలో అధిక మొత్తం నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు, రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి అభివృద్ధికి పోతున్నదని, నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగగలదని ఇదివరకేమిగులు రాష్ట్రంగాగల ఆంధ్రప్రదేశ్‌లోని ఈప్రాజెక్టువల్ల దేశంలోనిఇతర ప్రాంతాలకే ప్రయోజనం చేకూరగలదని ప్రాజెక్టును త్వరితంగా పూర్తిచేయడానికిస్తున్న అదనపువురుణాన్ని ప్రత్యేక పౌర్యంగా పరిగణించాడని ప్రధాని స్పష్టపరిచారు.

విద్యుత్పథకాల గురించి చెప్తూఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం దేశమంతటికీ అత్యల్పమని మద్రాసీలోనూ, పశ్చిమ బెంగాల్‌లోను కేంద్రం స్వంత నిధులతో అనేక విద్యుచ్ఛక్తి కేంద్రాలను నిర్మించిందని, గాని ఆంధ్రప్రదేశ్‌ను మాత్రం ఈ సౌకర్యాన్ని నిరాకరించడం జరిగిందని, బొగ్గుగనులు విశేషంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యంగా థర్మల్ శక్తిని ఉత్పత్తి చేయడానికి ఇట్టి సహాయం అధికంగా లభించాలని ఆయన అన్నారు

నాగార్జునసాగర్ మీద పెడుతున్న అధిక పెట్టుబడిరాబడులు చాలా ఎక్కువ అని భావించరాదని ఆయన విమర్శించారు.

కేంద్రం కనీసం 1967–68 సంవత్సరంలో ఇచ్చిన సహాయాన్నైనా ఇవ్వాలని మెమొరాండంలో కోరారు.

140 వేలు విలువచేసే రేడియోల ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (యుఎన్ ఐ)
1967 సంవత్సరంలో తొలి 11 నెలల్లో మన దేశంనుండి లక్షాయాభై వేలు విలువచేసే రేడియోలు, రేడియోగ్రాములు ట్రాన్సిస్టర్లు ఎగుమతి అయినాయి.

ఇందులో సగానికిపైగా నేపాల్‌కు ఎగుమతి అయినాయి

టాన్‌జానియా, సింగపూర్‌లలో భారతరేడియోలకు బాగా గిరాకీ ఉన్నది.

పి.సి.సి. అధ్యక్షుడుగా తిరిగి కాకాని ఎన్నిక తథ్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఏప్రిల్ 17
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ కాకాని వెంకటరత్నం ఎన్నిక తథ్యమని భావించడం జరుగుతున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక విషయంలో స్వేచ్ఛగా వ్యవహరించడానికి అధికారవర్గంవారు, తిరుగుబాటు వర్గం వారు కూడా ముఖ్యమంత్రికి అధికారం ఇచ్చారు. మరికొంతకాలంపాటు పి.సి.సి అధ్యక్షులుగా శ్రీ కాకాని వెంకటరత్నాన్నే కొనసాగించాలని ముఖ్యమంత్రి గట్టిగా యోచిస్తున్నట్టు ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది.

పి.సి.సి అధ్యక్షుని,ప్రదేశ్ కిటర్నింగ్ అధికారిని ఎన్నుకోవడానికి కాంగ్రెస్ కమిటీ రేపు మధ్యాహ్నం 3 గంటలకు గాంధీ భవన్‌లో సమావేశమౌతున్నది.

ఎ.ఐ.సి.సి. పరిశీలకుడు శ్రీ లలిత సేన్ నేటి మధ్యాహ్నం ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు.

పుట్టని బిడ్డలపై జరగని ఖర్చులో ఆదా

సైనికాలో, ఏప్రిల్ 17 (యు. ఎన్. ఐ)
1967–68 సంవత్సరంలో కుటుంబ నియంత్రణ పథకాల అమలు వల్ల దేశానికి 333కోట్ల రూపాయల ఆదా అయిందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు అంచనా వేశారు,

ఆ పథకాలు అమలు జరగని పక్షంలో ఆ కాలంలో దేశంలో 12 లక్షల మంది బిడ్డలుపుట్టి ఉండేవారని, వారిపై ఆమొత్తం ఖర్చయి ఉండేదనిఆయన చెప్పారు. ఆ బిడ్డలు పుట్టడంవే బిడ్డ ఒక్కంటికి మూడేసిరూపాయల ఖర్చు అవుతుందని అంచనావేసి ఆలెక్కన 12లక్షల మంది పిల్లలకు అయ్యే ఖర్చు 360 కోట్ల రూపాయలు అవుతుందని లెక్కించి, దానిలోనుండి కుటుంబ నియంత్రణ పథకాలపై అయిన 27కోట్ల రూపాయల నికరపు ఖర్చును తీసివేయగా ఆవిధంగా మిగిలిన మొత్తం 333 కోట్ల రూపాయలు అయింది. అంత మొత్తం ఆదా అయిన దన్నారు.

మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతి రద్దుకు బిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పి. టి. ఐ)
మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతిని రద్దుచేయడానికి ఉద్దేశించిన బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రవేశ పెడతారు.

కంపెనీల వ్యవహారాలశాఖ ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా బిల్లును రూపొందిస్తున్నది

మేనేజింగ్ ఏజెన్సీపద్ధతిని రద్దుచేయాలని [illegible] విషయాన్ని గత డిసెంబరు 15 మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ పార్లమెంటులో ప్రకటించారు.

మేనేజింగ్ ఏజెన్సీపద్ధతికన్నా కార్యదర్శులు, కోశాధికారులద్వారా కంపెనీల నిర్వహణ ఉత్తమమార్గమనితొలుత భావించినట్టు కంపెనీ వ్యవహారాలశాఖ నివేదిక పేర్కొంటున్నది. ఆచరణలో రెండు పద్ధతులు ఒకేవిధంగా ఉన్నట్టు తేలినది. అందుచేత మేనేజింగ్ ఏజెన్సీలతోపాటు కార్యదర్శులు, కోశాధికారుల పద్ధతినికూడా రద్దు చేయాలా లేదా అనేవిషయం ప్రభుత్వపరిశీలనలో ఉన్నది.

అమెరికాకు డెటోనేటర్ ఫ్యూజుల ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పిటిఐ)
ఆసియాలోని కొన్నిదేశాలకు, అమెరికాకు భారతదేశం నుండి డెటోనేటర్ ఫ్యూజ్‌లను ఎగుమతి చేస్తున్నారు.

హైదరాబాద్‌లోని ఇండియన్ డెటోనేటర్స్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. వరదరాజన్ యీ విషయం విలేఖరులకు చెప్పారు.

సుమారు పదమన్నర లక్షల రూపాయల విలువగల ఫ్యూజులనుఅమెరికాకు ఎగుమతి చేసినట్టు మరి ఎనిమిది లక్షల రూపాయల విలువగల ఫ్యూజులను ఎగుమతి చేయనున్నట్టు ఆయన చెప్పారు.

ఏ పార్టీతోను ఎన్నికల పొత్తు పెట్టుకోరాదని జనసంఘ్ నిర్ణయం

లక్నో, ఏప్రిల్ 17 (పి.టి ఐ)
ఉత్తర ప్రదేశ్‌లో రానున్న మధ్యాంతర ఎన్నికలలో జనసంఘం మరే పార్టీలోను ఐక్యసంఘటనలు ఏర్పాటు చేసుకోబోదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సి. భండారీ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఫ్యక్షన్లతో స్థానికంగా కొన్ని సర్దుబాట్లు చేసుకోవచ్చునని మాత్రం ఆయన చెప్పారు.

20న నగరానికి కె. ఎల్. రావు రాక

హైదరాబాద్, ఏప్రిల్ 17
కేంద్రప్రభుత్వంలో నీటిసాగు, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డాక్టర్ కె. యల్. రావు, ఢిల్లీనుండి ఏప్రిల్ 20వ తేదీ మధ్యాహ్నం 2–55లకు విమానంలో ఇక్కడికివస్తారు. ఆ మర్నాడు సాయంత్రం 8–20లకు విమానంలో తిరిగి ఢిల్లీ ప్రయాణమవుతారు.

హైదరాబాద్‌లో ఉండగా ఆయన లేక్‌వ్యూ ప్రభుత్వ అతిథిగృహంలో బస చేస్తారు.

నేడే కంచికచర్ల కేసు విచారణ

విజయవాడ ఏప్రిల్ 17 (యుఎన్ ఐ)
కంచికచర్ల కేసులో ముద్దాయిలుగా పేర్కొన్న పదముగురిని ఇక్కడికి ముప్పైమైళ్ళ దూరాన ఉన్న నందిగామలోని అడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేటు ఎదుట హాజరుపరిచారు.

ఒక హరిజన యువకుని పట్టివంగా అగ్నికి ఆహుతిచేసినట్టు ముద్దాయిలపై ఆరోపించబడినది.

ప్రాసిక్యూషన్‌కుచెందిన కొన్నిప్రశ్నలను నిర్ధంచేయడానికి తమకు వ్యవధి ఇవ్వవలసిందని ప్రాసిక్యూషన్ వారు కోరిన కారణంగా మేజిస్ట్రేట్ శ్రీ జి. మల్లికార్జునరావు కేసువిచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదావేసారు

పదుగురు ముద్దాయిలను విజయవాడ జైళ్ళలో ఉంచారు. వీరిని పోలీసు వ్యాన్‌లో నందిగామకు తీసుకొనివెళ్లారు.

నిందితులు కమ్మకులస్తులు, వీరు అందరూ సన్నిహిత బంధువులనీ వీరిలో తల్లి ఇద్దరు కొడుకులు 16 ఏళ్ల పిల్లవాడు ఉన్నారు.

ముద్దాయిల పేర్లు ఇవి:—నన్నపనేని వెంకటేశ్వరరావు, నన్నపనేని ఆదెమ్మ, వి. వెంకటేశ్వరరావు, బి. కొటేశ్వరరావు, బి. నరసింహారావు, కె. చిన్ని కె. మధుసూదనరావు.

'మాదిగకుటుంబానికి చెందిన అరికట్ల కోటేశు అనే 19సంవత్సరాలయువకుడు పరిటాల గ్రామంలో నివసిస్తుండేవాడనీ, ఇద్దడి పాత్రలను దొంగిలించాడన్న ఆరోపణపై వానినిమొదటిముద్దాయిమూడవ ముద్దాయి గత ఫిబ్రవరి 4 వ తేదీ రాత్రి ఒంటి గంటకుపట్టుకొని కాళ్ళుతో కట్టివేసినట్టు ప్రాసిక్యూషన్ లో పేర్కొనబడినది. తర్వాత పదుగురు ముద్దాయిలు కోటేశును కాఫీహోటల్ వద్దకు నడిపించుకొని వెళ్ళారు. కోటేశు తాను అపహరించిన ఇత్తడి సామాన్లను ఈ హోటల్‌లోనే అమ్మివేట్లు వారు ఆరోపించారు. ఇతరప్రాపమేహాచారులు చేసాడేమో చెప్పించడానికి వానిని చిత్రహింసలు పెట్టారు. ఈ సందర్భంలో రెండవ ముద్దాయి కోటేశును కర్రతో విపరీతంగా కొట్టాడు తర్వాత నవ ముద్దాయి ఉక్రోశంతో వానిని అగ్నితో దహింపచేసాడు. అరవముద్దాయి కరిసాయిలు దబ్బాతెచ్చి కోటేశు బట్టల మీద పోయగా మూడవ ముద్దాయి అగ్గిపుల్ల గీచి వానిని వాని బట్టలకు అంటించగా మంటలు వానిని చుట్టుముట్టాయి. ఆ సమయంలో కోటేశు మంటలబారినుండి తప్పుకొనలేక బిగ్గరగా కేకలువేయడం ప్రారంభించాడు.

మంటలను అర్పడానికి ముందుతున్న బట్టలను తొలగించడానికి అతను ప్రయత్నించగా అతని చేతులు కాలిపోయినవి. ఆ దృశ్యాన్ని తిలకించిన ప్రాసిక్యూషన్ సాక్షులలో ఒకరు మంటలను ఆర్పడానికి బూడిదచల్లినప్పటికీ మంటలు చల్లారలేదు. హరిజన యువకుడు కోటేశుని బట్టలు వానిని కట్టిన తాడు మంటలలో కాలిపోయినవి. మంటలవల్ల వాని శరీరం బొబ్బలతో

(మిగతా 4వ పేజీలో)

ప్లానింగ్ కమిషన్‌ను నిపుణులసంస్థగా మార్చాలన్న సూచన త్రోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (యు. ఎన్. ఐ)
ప్రణాళికాసంఘ స్వరూపాన్ని మార్చి "నిపుణుల సంఘం"రూపొందించాలన్న పరిపాలనా సంస్కరణల కమిషన్ సూచనను ప్రధాని ఇందిరాగాంధీ అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైన ప్లానింగ్ కమిషన్ త్రోసిపుచ్చినది.

ప్రణాళికా రచనా యంత్రాంగంపై పరిపాలనా సంస్కరణల సంఘ నివేదికను నేటి సమావేశం చర్చించినది.

1950 మార్చి 15 నాటి ప్రభుత్వ తొలి నిర్ణయానికి అనుగుణంగా ప్రణాళికా సంఘం దాని విధుల నిర్వహణను కొనసాగించాలని సమావేశం నిర్ణయం గైకొన్నది, ఈ విషయంలో పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాలను ఈ నెల 19న ప్రధాని పార్లమెంటులో ప్రకటించడం సంభవం.

అయితే భారీ పెట్టుబడులు, లేక మారకద్రవ్య కేటాయింపుల అవసరం ఉన్న పథకాలను, అంతర్రాష్ట్ర ప్రాధాన్యం, లేక నిర్ణయించిన ప్రాధాన్యం సూత్రానికి మార్పుతోకూడినపథకాలను పరిశీలించడానికి ప్లానింగ్ కమిషన్ పరిమితం కావాలన్నసూచనతో సమావేశం ఏకీభవించింది.

ప్రణాళికారచనకు ఖచ్చితమైన పరిధులుండడాన్ని ప్రణాళికా సంఘంకూడా వ్యతిరేకిస్తున్నది. కార్యక్రమాలపరిశీలక బృందాలు, సలహాసంఘాలపద్ధతిగురించి పరిపాలనా సంస్కరణల కమిషన్ సవివరంగా సిఫార్సులు చేసింది.

ఈ సూచనలను దృష్టిలో ఉంచుకోవడం అవశ్యకమే. అయితే ఈ విషయంలో కఠిన నియమాలేవీ లేకుండా నిర్ణయాధికారం ఉండాలని ప్రణాళికా సంఘం భావిస్తున్నది.

ప్రణాళికాసంఘం పునర్వ్యవస్థీకరణ ద్వారా ఉన్నతస్థాయిలో కొన్నిమార్పులను పరిపాలనా సంస్కరణల సంఘ సిఫార్సులకు అనుగుణంగా ప్రవేశపెట్టడం ఇదివరకే జరిగింది. క్రిందిస్థాయిలో మార్పుల విషయాన్ని, శ్రీ వి. వెంకటప్పయ్య అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ సిఫార్సులు అంచేవరకు వాయిదా వేయాలని ప్రణాళికాసంఘం నిర్ణయం గైకొన్నది.

రాష్ట్ర ప్రణాళికలకు, కేంద్రం నిర్వహించే పథకాలకు కేంద్రం సహాయం గురించి పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సుల విషయం రాష్ట్రాలతో సంప్రదించి వచ్చేనెల 17, 18తేదీలలో జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో నిర్ణయించవలసి ఉన్నది.

రాష్ట్రాలలో ప్రణాళికా యంత్రాంగం, పంచవర్ష ప్రణాళికను అమలు పరచడం విషయంలో ప్రత్యామ్నాయ మార్గాలను రూపొందించడం, దీర్ఘకాలికలక్ష్యాలను నిర్వచించుకోవడం వంటి కార్యక్రమాలపరిశీలనకు ఏర్పడవలసిన సూచనలను ప్రభుత్వం ఇదివరకే ఆమోదించింది.

పరిపాలనా సంస్కరణల సంఘం సూచించినట్టుగా కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలలో ప్రణాళికావిభాగాల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించినప్పటికీ అమలుజరిపే విషయం ఆయా శాఖలతో చర్చించి రూపొందించవలసి ఉన్నది

ప్రణాళికా వ్యవహారాలపై పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు విషయం పార్లమెంటరీ వ్యవహారాలశాఖతో చర్చించవలసి ఉన్నది.

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ సభ్యుని పార్టీ మార్పు

భోపాల్, ఏప్రిల్ 17 (పి.టి.ఐ)
మధ్యప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు మహావీర్ ప్రసాద్‌కు పార్టీ కాంగ్రెస్‌లోనుండి విడిపోయి లోక్ సేవక్ దళ్‌లో చేరినట్టు ప్రకటించారు.

అగ్ని ప్రమాదంలో 10 వేల రూపాయల కరెన్సీనోట్లు దగ్ధం

ఖమ్మం, ఏప్రిల్ 17 (పిటిఐ)
ఇక్కడికి 50మైళ్ళ గతదూరంలోని బీమలపాడు గ్రామంలో సోమవారం నాడు సంభవించిన అగ్ని ప్రమాదం 247 ఇళ్ళు దగ్ధంకావడమేగాక 10 రూపాయల కరెన్సీ నోట్లుకూడా బడినట్టు తెలుస్తున్నది.

20 బస్తాబియ్యం నేకరించి అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వారికి పంచిపెట్టడం జరిగింది.

అగ్ని ప్రమాదంలో ఒక ఎద్దు ప్రాణాలు కోల్పోయింది.

పీనల్ కోడ్ సవరణ బిల్లుపై సెలెక్ట్ కమిటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పి.టి.ఐ)
పీనల్ కోడ్ సవరణబిల్లుపై పరిశీలనకు ఏర్పాటైన సెలెక్టుకమిటీ అధ్యక్షుడుగా శ్రీ చెన్నేటి విశ్వనాథాన్ని నిన్న లోక్‌సభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి నియమించారు.

నిగ్రోహక్కులఉద్యమం కొరకు మార్లన్ బ్రాండో నట జీవితానికి స్వస్తి

హాలీవుడ్, ఏప్రిల్ 17 (ఎఎఫ్‌పి)
నిగ్రోహక్కుల ఉద్యమానికి పూర్వాలాన్ని వినియోగించేందుకు [illegible] తన నటజీవితం మానివేసినట్టు ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు మార్లన్ బ్రాండో నిన్న ఇక్కడ ప్రకటించారు.

జీతంలో పదవ వంతు తగ్గించుకోవడానికి గవర్నరునిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 17
ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్, తాము గవర్నరుగా ఉన్నకాలంలో తమ జీతంలో పదవవంతు మొత్తాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవడానికి నిర్ణయించారు.

దేశంలో దౌర్జన్యం పెరిగిపోవడం పట్ల ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17
ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, దేశమంతటా జరిగే జాతీయ సేర నివారణ వారోత్సవాలను పురస్కరించుకుని ఒక సందేశమిస్తూ ఎలాంటిఆందోళన సాగించే వారి వల్లా గూడా అటు పాఠశాలలకూ దుకాణాలకు గాని, ఇటు ఇళ్లకు గాని ఎటువంటి ప్రమాదమూ, నష్టమూ సంభవించదులే అన్న నమ్మకంతో పౌరులు తమతమ కార్యకలాపాలను చక్కబెట్టుకోడానికి వీలుగా పోలీసులనూ, ప్రజలనూ శేరుకుని [illegible] కృషి జరగాలన్నారు.

దౌర్జన్యం అంతకంతకు పెచ్చుమీరిపోతూండటం మన దేశం ఎదుర్కొంటూన్న అనేక సమస్యలలో ఒకటనీ, చట్టాల పట్ల విధేయులై వ్యవహరించి సమాజే మన జాతి యావత్తు వృద్ధిలోకి రాగలదనీ, మన ఆశయాలు నెరవేరగలవనీ, ప్రజలు చట్టాలకు బద్ధులై నడుచుకునేట్లు చూడటంలోనే తృప్తి చెందక పోలీసులు, శాంతియుత పద్ధతుల కనుగుణంగా వ్యవహరించుకోవాలన్న అభిలాషను ప్రజలలో పెంపొందింప చేయడానికి కూడా పాటుబడాలనీ ప్రధాని ఉద్బోధించారు.

ఆదాయం పన్ను శాఖ నిర్వహణపై పరిశీలన

ఉన్నతాధికార కమిషన్ నియమించాలని 70 మంది పార్లమెంటు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పి టి ఐ)
ఆదాయం పన్నుశాఖ పనిచేస్తున్న తీరుపై పరిశీలన జరిపే నిమిత్తం ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని ఉపప్రధానికి సంయుక్తంగా వ్రాసిన లేఖలో 70మంది పార్లమెంటు సభ్యులు సూచించారు.

ఈ కమిషన్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షుడుగా ఉండాలనీ, ఆదాయంపన్ను అపీళ్ళ విచారణలో నుభవంగల మరో న్యాయమూర్తి, అత్యుత్తమస్థాయిలోని ముగురు అధికారులు, ఐదుగురు పార్లమెంటు సభ్యులు ఈ కమిషన్‌లో సభ్యులుగా ఉండాలనీ వారాలేఖలో సూచించారు.

శాస్త్రీయక ఉపశమన పద్ధతుల ద్వారా ఈ లోపాలు తొలగిపోవని వారాలేఖలో పేర్కొన్నారు.

వరంగల్ విద్యార్థుల కొట్లాటలో ఒకరి మృతి: ముగ్గురి అరెస్టు

వరంగల్, ఏప్రిల్ 17 (పి.టి ఐ)
హనుమకొండలో సోమవారంనాడు విద్యార్థుల రెండువర్గాలవారు కొట్లాడుకోగా ఒకవిద్యార్థి మరణించాడు.

ఆర్టు విద్యార్థులను పేరే విద్యార్థులు కొందరు దాడిచేసి కొట్టారు. ఆ దాడిలో స్వామివరణ్ అనే విద్యార్థికి తీవ్రగాయాలు తగిలినవి. తర్వాత ఆస్పత్రిలో అయన మరణించాడు.

పోలీసులు ఆనర్దన కొండల్‌రెడ్డి సాయులు సంకయ్యను కృష్ణమూర్తి అనే ముగ్గురు విద్యార్థులను అరెస్టు చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

ప్రకటన

అనివార్య పరిస్థితుల వల్ల ఆంధ్రభూమి దినపత్రికను ఈ నెల 14వ తేదీ నుండి సకాలంలో విడుదల చేయలేకపోతున్నందుకు పత్రిక యాజమాన్యం విచారం ప్రకటిస్తున్నది.

శాస్త్రీయకంగా కలిగిన ఈ అసౌకర్యాన్ని మన్నించి సహకరించాలని పాఠకులకు అభిమానులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

జనరల్ మేనేజర్

ధాన్యం నిల్వల వివరాలు ప్రకటించేపద్ధతి రద్దు

నిర్ణీత పరిమితిమేరకు లెవీవసూలు కాలేదని రెవెన్యూమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 17
మొదటి పంటకాలంలో నిలవల టన్నుల ధాన్యం లెవీవసూలు చేయాలని నిర్ణయించామనీ అయితే ఇప్పటి వరకు నిలవల 90వేల టన్నుల ధాన్యం మాత్రమే వసూలై కొనుగోలుకాలంలో మరో 50వేల టన్నులధాన్యం వసూలు గలదు. రెండవపంటకాలంలో మొదటి 4లక్షల టన్నుల ధాన్యం లెవీవసూలు చేయాలని నిర్ణయించినట్టు అధ్యక్షుడు పర్యటనలో పాల్గొని దానిపై ప్రభుత్వానికి గోడామలలో ఇప్పుడు లక్షా ఆరువేల టన్నుల ధాన్యం నిలవచేసిఉంచినామనీ, రెండు పంటకాలములో లెవీసేకరణ ముగిసే నాటికి ఈ నిల్వలను రెండులక్షల టన్నులకు పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నదనీ

అంతవరకు సేకరించిన ధాన్యంలో లక్షా 6 వేల టన్నులు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసాము. కేంద్ర రాష్ట్రానికి 93 వేల టన్నుల ధాన్యం ఎగుమతి చేసాము.

రైతులవద్ద వసూలుచేసే లెవీ విషయంలో మొదటి పంటకాలంలో, రెండవ పంటకాలంలో ఒకే పద్ధతి అవలంబిస్తారు అయితే మిల్లర్లవద్ద వసూలుచేసే లెవీ విషయంలో కొన్నిమార్పులు జరిగినవి

పరిధాన్య మరపట్టినందువల్ల మిల్లర్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలియచేసారు.

సచివాలయ సిబ్బంది సభలో యోగాసనాల ప్రదర్శన

హైదరాబాద్ ఏప్రిల్ 17
రాష్ట్ర సచివాలయం సిబ్బంది సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన నిన్న సాయంత్రం జరిగిన సభలో యోగాసన నిపుణులు సూర్యనమస్కారముల ప్రాముఖ్యాన్ని వాటివల్లకలిగే ప్రయోజనాలను వివరించారు. శ్రీ సిద్ధా తమ నివాసాలయ పర్యటనా సభలను పేర్కొంటూ హిమాలయ పర్వత ప్రాంతాలలోని విశేషాలను వివరించారు. సర్వాసన యోగాసనములు సూర్యనమస్కారములను ప్రదర్శించారు సభకు సెక్రటేరియట్ ఉద్యోగుల సాంస్కృతిక సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ వి.యస్.ఆర్.సి. ప్రభు సందర్శనమర్పణ చేస్తూ సంస్థ అధ్వర్యాన యోగాసనాలు సూర్యనమస్కారముల శిక్షణ శిబిరాన్ని త్వరలో నిర్వహించనున్నట్టు తెలియచేసారు.

తుపాకి పేలి ఇద్దరు మృతి

కరీంనగర్, ఏప్రిల్ 17 (పి.టి.ఐ)
కరీంనగర్ జిల్లా మంథనిలో ఇద్దరు వ్యక్తులు తుపాకి పేలి మరణించారు. ఒకరు పోలీసు కానిస్టేబుల్ కాగా మరొకరు ఆయన బంధువు. ఇద్దరూ ఒకే తుపాకి పేలి మరణించారు. ఈ సంఘటన ఆదివారం జరిగినదని తెలుస్తున్నది.

పంచాంగం

గురువారం, ఏప్రిల్ 18

స్వస్తిశ్రీ చాంద్రమాన కీలక నామసంవత్సర చైత్ర కృష్ణ షష్ఠి మధ్యాహ్నం గం. 3-27 నిలవరకు. తదుపరి సప్తమి. మూల ఉదయం గం. 9-13నిల వరకు. తర్వాత పూర్వాషాఢ వర్జ్యం ఉదయం గం. 7-44 నిలనుండి గం.9-13 నిల వరకు. మరల సాయంత్రం గం. 6-21 నిల నుండి గం. 7-51 నిల వరకు. దినమంతయు సర్వసాధారణముగా అశుభము.

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ గృహవసతి యందు మార్పులకూ శుభముకాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, బహిరంగ సభలకూ, శుభముకాదు.

వ్యాపారంగం:- వెండిబంగారములు, యశాతాతముగా నుండును. నూనెలు, నూనె గింజలు. ప్రత్తి, ఆనపవార, స్టాకులు, షేర్ల ధర తగ్గును.

ఆంధ్రభూమి

గురువారం, 18 ఏప్రిల్ 68

అనయం బీసిరి శాశ్వతం బనుచు మాయాబద్ధతన్ నిక్కియో
పనగర్వాంధున నీతినీమములు పోవంద్రోచితిన్, నేను మా
నినపాపంబుమ జేసినట్టిహిత మేదేనిం గనన్ లేదు గా
మును గావించిన దుష్కృతంబు లెటు దప్పున్ బట్టివల్లార్పకన్,
—మున్నంగి లక్ష్మీనృసింహకర్త

ఉస్మానియా యూనివర్సిటి ఆర్థికస్థితి

ఉస్మానియా యూనివర్శిటీ అధ్యాపకుల అసంతృప్తి జనితమైన "కెన్ను యూనివర్శిటీ సిండికేట్ తిరస్కరించింది అధ్యాపకుల కోర్కె ఒకే ఒకటి క్రిందటి సంవత్సరపు ఏప్రిల్ (1967) నుండి రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన కరువుభత్యం నేటి వరకూ అందలేదు గనుక. ఒక దీర్ఘసంవత్సరకాలం నిరీక్షించారు గనుక, యింక కాలహరణం లేకండా ఆనాటినుండి కరువుభత్యపు బకాయి చెల్లించాలని అధ్యాపకుల అభ్యర్థన.

చెల్లింపు జరగని పక్షంలో వార్షిక పరీక్షల సమయాన పరిశీలకులుగా ఉండడానికి గాని, పరీక్షల పేపర్లు దిద్దడానికి గాని, మార్కులను రిజిస్టరు పుస్తకాలలో వేసే కార్యక్రమంలో గాని, పాల్గొనబోవడం లేదని యూనివర్శిటీకి ముందుగానే అధ్యాపకుల సంఘం తెలియచేసింది. "మే" మాసం ఒకటవ తేదీ నుండి తమ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

యూనివర్శిటీ లెక్చరర్ లు, రీడర్లు, ప్రొఫెసర్లు, మొదలైన వివిధ శ్రేణుల ఉన్నత విద్యావంతులు బాధ్యతాయుతులైన ఉపదేశకులు. తాత్కాలిక ఉద్రేకాలకు లొంగిపోయి ఉద్యమాలను ప్రారంభిస్తారని ఎవరూ అనలేరు. యూనివర్శిటీ అధ్యాపకులంటే, ఎంతటి వికర సమయంలోనైనా మాననీయ స్థానాన్ని ఉన్నత స్థానం యిచ్చి తీరాలి. కొలది మంది యువకులు కవోష్ణ రక్తజనిత ప్రభావానికి లోనుగావచ్చు ఏనా, మరు క్షణంలో సరుకుని, సేదదీరి, తమ విద్యాగరిమ ప్రతిష్ట గురించి ఆలోచిస్తారు లేదా. అట్టి వారిని సక్రమమార్గంలో నడిపించడానికి కాకలుతీరిన పెద్దలున్నారు.

విశ్వవిద్యాలయాలు సరస్వతీ దేవాలయాలు. విద్యార్థులు దుడుకుతనం ప్రదర్శించి, ఆవేళానికి లొంగిపోతారు. కాని— అధ్యాపకుల సంగతేమిటి? సాధారణ కార్మికవర్గాలవలె వారు వ్యవహరించలేరు అందువల్లనే సంవత్సరకాలం ఓర్మివహించారు పరిస్థితులలో మార్పువస్తుందని ఆశించారు

రాలేదు. వారి సహనం సైతం హరించిపోయింది. మార్గాంతర మేమిటి? తొందరపాటు వ్యక్తులు కొందరున్నప్పటికీ మాననీయులైన పెద్దలున్నారు వారు జోక్యంచేసుకుంటారు.

నేటి పరిస్థితి మారిపోయింది. అందరి సహన మూ హరించింది. ఎంతటి ఉన్నత విద్యావంతులైనా. సాత్వికులైనా. నేటి సామాజిక జీవనంలో ఉన్నవారేగద! ఆర్థిక కటకటాలు వారలనూ బాధించక తప్పదు. అందువల్ల తమబాధను వ్యక్తం చేస్తున్నారు

యూనివర్శిటీ అధికారులు ధనాభావాన్ని కారణంగా చెపుతున్నారు. యూనివర్శిటీ ఆర్థికమైన చిక్కులలో ఉన్నది. రాష్ట్రప్రభుత్వం నుండి రావలసిన పూర్తి మొత్తం రాలేదు. అందువల్ల కరువుభత్యాన్ని చెల్లించడం అసాధ్యం. వారి వాదన సారాంశం అది.

రాష్ట్ర ముఖ్యమంత్రి తాను వివరించవలసినది యిటీవలనే స్పష్టంగా చెప్పివేశారు గ్రాంటులో కొంత తగ్గించిన మాట యథార్థం. అతే. ఉన్నంతలోనే పరిపెట్టుకుని; యూనివర్శిటీ. వ్యవహరించాలి. ఆర్థికంగా క్లిష్టపరిస్థితిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం ప్రయోజనరహితమని ముఖ్యమంత్రి అన్నారు. గ్రాంటులో తగ్గింపు రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీలూ అనుభవించాయి. ఉస్మానియా యూనివర్శిటీ మాత్రమే యీ సమస్యను అహరహమూ ప్రచారం చేయడం దేనికి?-అని ముఖ్యమంత్రి అన్నారు

ఈ కోలాహలం మధ్య, కీలకమైన ముఖ్య విషయాలు తెలుసుకునే భాగ్యం ప్రజలకు లేకపోతున్నది ఆదాయ వ్యయ, పట్టికను అందరూ గోప్యంగా ఉంచుతున్నారు. దరిద్రాపు గడచిన పన్నెండు మాసాలలో ఉస్మానియా యూనివర్శిటీలో అరు వినూత్న భవనాల నిర్మాణం జరిగింది ఎంత తక్కువ అంచనా వేసినా, వాటి నిర్మాణవ్యయం కనీసం యాభై లక్షల రూపాయలుంటుందని అభిజ్ఞుల అంచనా. వాటి నిర్మాణం అనివార్యమా? కొంత కాలం వాయిదా వేస్తే ఉన్నత విద్యకు కలిగే నష్టమేమిటి? బహుశా అందుకనే కాబోలు, శ్రీ పి వి రాజగోపాల్ వంటి ప్రొఫెసరు ఆవేశ రహితమైన నిశిత మేధావి." యూనివర్శిటీ ధనం వివేకవంతంగా. దూర దృష్టితో, వ్యయమవుతున్నదని అనలేము" అన్నారు భవన నిర్మాణం పైన 60 లక్షలు వ్యయపరచి అధ్యాపకుల కరువు భత్యాన్ని నిరాకరించడం విడ్డూరంగా ఉన్నది సమగ్రమైన నిరీక్షణ జరిపి లోపం ఎక్కడున్నదో తెలియచేయడం యూనివర్శిటీ అధికారుల, రాష్ట్ర ప్రభుత్వాధికారుల కనిస కర్తవ్యం.

నర్మదా నదీ జలాల వివాదం చర్చద్వారా పరిష్కారానికి కృషి

లోక్‌సభలో డాక్టర్ రావు వివరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 (యు.ఎన్.ఐ)

మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల మధ్య నర్మదానదీ జలాల వివాదం పరిష్కారానికై కేంద్రప్రభుత్వం మరోసారి ప్రయత్నిస్తుందని, అప్పుడు కూడా చర్చలు విఫలమైనపక్షంలో అంతర్రాష్ట్ర నదీజలాల వివాదం చట్టంక్రింద చర్యకై కొనగలదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న లోక్ సభలోచెప్పారు.

నర్మదానదీ జలాల వివాదంపై ఇటీవలి చర్చలు విఫలంకావడంపట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ వచ్చిన సావధాన తీర్మానాలపై ప్రకటన చేస్తూ ఆయన యీ విధంగా అన్నారు. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి ప్రయత్నిస్తున్నదని డాక్టర్ రావు చెప్పారు. చర్చలలో కేంద్రప్రభుత్వాధికారులు అవలంబించిన వైఖరిని ఆయన సమర్థించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటన "దురదృష్టకర"మని ఆయన అభివర్ణించారు.

ఈ వివాదంలో తాను పక్షపాత వైఖరి అవలంబిస్తున్నట్టు వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు.

ఎస్.ఎస్.పి. కేరళరాష్ట్ర కమిటీ సమావేశం

కేంద్ర సంస్థ నుండి "వేర్పాటు" నిర్ణయానికి ముందు తీవ్ర చర్చ

కొచ్చిన్, ఏప్రిల్ 17 (పి.టి.ఐ)

సంయుక్త సోషలిస్టు పార్టీ కేరళ రాష్ట్ర కమిటీ సోమవారం జరిపిన సమావేశంలో ఆరుగంటలసేపు తీవ్ర చర్చ అనంతరం, పార్టీ కేంద్ర సంస్థ నుండి విడిపోవడానికి తీర్మానించారు.

కేరళ ఐక్యసంఘటన మంత్రివర్గంలో సభ్యులైన ఇద్దరు ఎస్. ఎస్. పి ప్రతినిధులు, రాష్ట్ర పార్లమెంటరీ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, కేరళకు చెందిన ఎస్.ఎస్.పి. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ట్రివేండ్రం మునిసిపల్ కార్పొరేషన్ మేయరు ఈ సమావేశానికి హాజరైనారు.

ఎస్. ఎస్. పి. శాసనసభ్యులలో ఒక్కరు మాత్రం సమావేశానికి హాజరు కాలేదు.

సమావేశంలో గైకొన్న నిర్ణయం పట్ల నిరసన ప్రకటిస్తూ శ్రీఎం.రామున్ని అసెంబ్లీ సభ్యుడునమావేశం నుండి వాకౌట్ చేసారు.

పార్లమెంటు సభ్యుడు, ఎస్ ఎస్ పి కేరళ రాష్ట్ర శాఖ అధ్యక్షులైన శ్రీ కె. చంద్రశేఖరన్ సమావేశాని అధ్యక్షత వహించారు.

కచ్ ట్రిబ్యునల్ అవార్డుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం జరపడానికి సంయుక్త సోషలిస్టు పార్టీ గైకొన్న నిర్ణయం సాధక బాధకాల గురించి పరిశీలన జరపడం ఈ సమావేశ ముఖ్యోద్దేశం. కేరళ మంత్రివర్గంలో ఎస్.ఎస్.పి ప్రతినిధులు శ్రీ పి. ఆర్. కురుప్, శ్రీ వి.కె. కుంజూ, ఎస్. ఎస్. పి.కి చెందిన అసెంబ్లీ స్పీకర్ శ్రీ చామోదరన్‌పాట్టి కూడా సత్యాగ్రహంలో పాల్గొనాలనీ, 15 మాత్రాలతో కూడిన కోర్కెల పత్రం ఆధారంగా ఎస్.ఎస్.పి. కేరళ వ్యాప్తంగా జరపదలచిన ఆందోళనోద్యమంలో భాగంగా పార్టీ ప్రతినిధులు అధికార పదవులకు రాజీనామా ఇవ్వాలన్న కేంద్ర సంస్థ నిర్ణయంతో రాష్ట్ర శాఖ అంగీకరించలేదు.

ఆంధ్రభాషోద్యోషకు గ్రామీణ కవి పండితుల అనుపమాన సేవ

'ఇంద్రద్యుమ్నీయం' కావ్యం ఆవిష్కరిస్తూ దేవులపల్లి రామానుజరావు వివరణ

వరంగల్లు, ఏప్రిల్ 17

ప్రభుత్వాదరణ, పోషణలేని మధ్యయుగంలో తెలుగు భాషనూ, ఈ భాషనుపకారాన్ని కాపాడి పెంచిన ఘనత పల్లెలలో నివసించే కవులూ, పండితులదే చెందుతుందనీ వారి కృషి ఫలితంగానే మనం ఈ నాడు తెలుగుచక్కగా మాట్లాడటం నేర్చుకొనగలిగామనీ ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అన్నారు.

వరంగల్లుజిల్లా జనగామ తాలూకా ఖిలేషాపురం గ్రామంలో ఆ గ్రామ వాస్తవ్యులగు స్వర్గీయ రంగరాజు కేశవరావు రచించిన "ఇంద్రద్యుమ్నీయము" అను ప్రబంధాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ రామానుజరావు పై విధంగా అన్నారు వరంగల్లు సాహితీ బంధు బృందం అను సాహితీ సంస్థ ఈ గ్రంథాన్ని ప్రచురించినది.

ఈ నెల 13, 14 తేదీలలో జరిగిన ఈ ఆవిష్కరణ సభలకు వరంగల్లు నుండి శ్రీయుతులు వై. కె. శాస్త్రి. డాక్టర్ కోవెల సుప్రసన్నాచార్యులు, శ్రీ భాష్యం విజయసారథి, దోర్బల విశ్వనాథ శర్మ రాజేశ్వరశర్మ, గోపాల కృష్ణరావు, కాళోజి, నారాయణరావు అనుములకృష్ణమూర్తి, న. చ. రఘునాథాచార్యులు, ఎం. జగన్నాథాచార్యులు, పల్లా రామకోటార్య, హనుమంతరాజు వే. నరసింహారెడ్డి దేవులపల్లి ప్రభాకర్, ఏం. ఎస్. ఆచార్యులు డి. హనుమంతరావు, టి. రాజేశ్వరరావు మొదలగు పండితులు, కవులు, రచయితలు పాల్గొనారైనారు. సభకు డాక్టర్ బి. రామరాజు అధ్యక్షత వహించారు.

స్వర్గీయ రంగరాజు కేశవరావుగారి చిత్రపటము ముందు జ్యోతిని శ్రీ రామానుజరావుగారు వెలిగించి నాందీ ప్రస్తావన గావించగా శ్రీ దోర్బల విశ్వనాథ శర్మగారి సరస్వతి ప్రార్థనతో సభలు ప్రారంభమైనవి.

శ్రీ చౌల్లేటి రామశర్మ స్వాగతం చెప్పిన తర్వాత శ్రీయుతులు డాక్టర్ బి. రామరాజు దేవులపల్లి రామానుజరావు వై. కె. శాస్త్రి, డాక్టర్ కోవెల సుప్రసన్నాచార్యులు శ్రీ భాష్యం విజయసారథి, రాజేశ్వరశర్మ. గోపాల కృష్ణరావు చందన తాంబూలాలు జరిగండువలతో వేదికపై సత్కరించారు.

గ్రంథ ప్రకాశక సంస్థ అగు సాహితీ బంధు బృందము తరపున సంపాదకులు శ్రీ పేర్వారం జగన్నాథం ప్రసంగిస్తూ ఇంద్రద్యుమ్నీయప్రబంధ ప్రచురణకు ఆర్థికంగాను తదితర విధాలమా సహకార ప్రోత్సాహాలనందించిన వారందరకూ ముఖ్యంగా సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ రామానుజరావు అకాడమీ ఈ గ్రంథ ప్రచురణకై రూ. 500లను విరాళ మిచ్చింది.) కృతజ్ఞతలు ప్రకటించారు.

శ్రీరామానుజరావు తమప్రసంగంలో కావ్యకర్తయగు రంగరాజు కేశవరావుగారియొక్కయూ, వారి వంశీయులయొక్కయూ సాహిత్యవైదుష్యాన్ని ప్రశంసించారు ఆంధ్ర మహాభాగవతకర్త పోతనామాత్యుని ఇంటిపేరు నెల్లుట్ల వారనీ, నెల్లుట్లవారికి రంగరాజు వారికీ, దేవులపల్లి వారికీ సమీపబాంధవ్యం ఉన్నదనీ, అందువలన పోతన పాండిత్య, శైలీప్రభావాలు శ్రీ కేశవరావుగారి వంశంవారిపై ఉండటంలో అచ్చెరువు లేదన్నారు.

సాహిత్యరంగంలో ఖిలేషాపురం గ్రామీణులికుగల అభిమానా సక్తులను ప్రస్తావించి ప్రశంసించారు. రచయితపై వారికిగల ఆదరాభిమానాలూ, గ్రంథ ప్రచురణకు వారిసహకార ప్రోత్సాహాలు చూడగా, శ్రీ కేశవరావుగారి తదితర అముద్రిత కావ్యాలప్రచురణ సులభ సాధ్యమే కాగలదన్నారు.

తెలుగు భాషా విషయికంగా ఆంధ్రప్రదేశ్ లోని మూడు కేంద్రాలుగా రాజమండ్రి, నెల్లూరు, వరంగల్లు మండలాలను వర్ణిస్తూ పై మూడింటిలో వరంగల్లుకు ప్రత్యేకత వున్న దన్నారు శ్రీ రామానుజరావుగారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శివ్యయం (కార్యదర్శి రామానుజరావు వరంగల్ కూ, సహాయ కార్యదర్శి డా॥ బి. రామారాజ మడికొండ గ్రామానికి చెందిన వారు) వరంగల్లు మండలంవారై ఉండటాన్ని వరంగల్లు మండల ప్రత్యేకతకు ఒక నిదర్శనంగా చెబుతూ, ఆంధ్ర భాగవత కర్త పోతనామాత్యుడూ, పండితారాధ్యచరిత్ర కర్త పాల్కురికి సోమన్న ఈ మండలం వారే కావటం, విద్యానాథారి మహాపండితులకూ, తెలుగు సాహిత్య-కళా-సంస్కృతుల రక్షక వర్ధకులుగా ప్రకీర్తితులైన కాకతీయ రాజన్యులకు వరంగల్లు రాజధాని నగరమై విలసిల్లటం, భారత, రామాయణ భాగవతాది గ్రంథాలు ఈ మండలం నుండే సాహిత్య గగనంలో ఉదయించి ప్రకాశించటం. జానుతెనుగుకు పునాది ఈమండలంలోనే ఏర్పడటం ఈ వరంగల్లు మండలం యొక్క సాహిత్యవిషయక ప్రత్యేకతకు ప్రధాననిదర్శనాలుగా శ్రీరామానుజరావు అభివర్ణించారు.

కొన్నివందల సంవత్సరాలు రాజాదరణ పోషణలేక ఉండి పోయిన తెలుగును సజీవ స్రవంతిగా ఉంచి ప్రజా హృదయంలో దానికి అజరామరమైన స్థానాన్ని కల్పించి, ఈనాడు మనం తెలుగు మాట్లాడటానికీ, నేర్చుకోవడానికీ, కారకులైన వారు ఖిలేషాపురం వంటి పల్లెసీమల నివసించిన రంగరాజు కేశవరావు వంటి సాహితీవేత్తలేనని, వారి రచనలెటువంటివి? ప్రబంధాలా, పురాణాలా అన్న విషయం ముఖ్యంకానీ, వారేకాక ఇటువంటి కావ్యాలను ప్రబంధాలను రచించి తెలుగుభాషనూ, నడికారాన్నీ సజీవంగా ఉంచి ఉండకపోతే, మన మాతృభాష ఎటువంటి పరిణామానికి గురి అయి వుండేదో ఊహించి వారిభాషాసేవాకృషి ప్రాధాన్యతకు వాస్తవ విలువను గమనించాలన్నారు. శ్రీ రామానుజరావు

తర్వాత శ్రీయుతులు వై. కె. శాస్త్రి శ్రీ భాష్యం విజయపారథి, డాక్టర్ కోవెలసుప్రసన్నాచార్యులు. రాజశేఖరశర్మగార్లు ఇంద్రద్యుమ్నీయ కావ్యంలోని పెక్కు ఉదాహరణలతో కావ్య ప్రశంస చేశారు.

అంతటా సభాధ్యక్షులు డాక్టర్ బి. రామరాజు ప్రసంగిస్తూసంస్కృతాంధ్ర పారసీ ఉర్దూ భాషా వేత్త సంగీత, చిత్రకళా నిపుణుడూ, జ్యోతిష గణితశాస్త్ర పాండిత పరిభూషితుడు, బహుగ్రంథకర్తగా శ్రీ రంగరాజు కేశవరావును ప్రశంసిస్తూ ఆయన స్వహస్తలిఖిత గ్రంథాన్ని దాని లో ఆయన గీసిన చిత్రాలనూ సభవారికి ప్రదర్శించారు.

శ్రీ రామశర్మగారి వందన సమర్పణతో సభసమాప్తమైంది, ఆరు వేల జనాభాగల ఈ గ్రామంలో సుమారు వేయి మందికిపైగా స్త్రీ పురుషులే సాహిత్యసభకు హాజరై రాత్రి 9గంటల నుండి 12 గంటలవరకు ఉపన్యాసాలనూ కావ్య ప్రశంసనూ విని ఆనందించారు.

జిల్లెళ్ళమూడిఅమ్మ జన్మదినోత్సవం

బాపట్ల, ఏప్రిల్ 17

జిల్లెళ్ళమూడిఅమ్మ జన్మదినోత్సవం ఈనెల 9న జిల్లెళ్ళమూడి గ్రామంలో అత్యంతవైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేలాది సోదరీ సోదరులువచ్చి అమ్మమందర్శించి ఆమెఆశీస్సులను అందుకొన్నారు. ఉదయం అమ్మను వేదికపై ఆశీనురాలిని చేసి మంగళగీతాలతో అభ్యంగనస్నానం చేయించారు. తర్వాత డాక్టర్ పి.వి. సుబ్బారావు దంపతులు అమ్మకు పాదపూజచేసారు. అమ్మకు మాతృశ్రీ జన్మదిన అభినందన సందేశాను సమర్పించగా దానిని ఆమె ఆవిష్కరించారు. అనంతరం అతిథులకు విందు జరిగింది. రాత్రి చలనచిత్ర ప్రదర్శనం కొనసాగింది. డాక్టర్ అడపా రామకృష్ణరావు ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసారు.

అమ్మకుమారై హైమ ఈనెల 6న మృతిచెందారు. ఆమె వయస్సు 25 సంవత్సరాలు

కేరళతీరంలో చైనీస్ సిగ్నల్ పరికరం లభ్యం

త్రివేండ్రమ్, ఏప్రిల్ 17 (యు. ఎన్. ఐ)

అరేబియాసముద్రంలో త్రిచూర్ కు పశ్చిమ ఈశాన్యదూరంలో ఒక జాలరికి లభ్యమైన పెట్టెలోని పంచే శాలు పంపే పరికరాన్ని ఇప్పుడు భారత నౌకాదళానికి చెందిన నిపుణులు పరిశీలిస్తున్నారు. దాని పై ఇంగ్లీషు,చైనీస్ లిపిలో అక్షరాలు వ్రాసి ఉన్నాయి.

కోమకాదర్ అనే జాలరికి ఏప్రిల్ 7వ తేదీనాడు సముద్రంలో నీటిపై తేలుతూఒక పెట్టెదొరికినది. దానిలో నిధిని దేపాలుఉంటాయన్న ఆశతో ఆయన ఇంటికి తెచ్చుకున్నాడు. తెరచిచూడగా ఎర్రనిరంగు ప్యారాచూట్ ఒకటి చక్కగా మడతపెట్టి కనిపించినది. దానితోపాటు మరో నాలుగు పరికరాలు కనిపించాయి

నిరుత్సాహపడ్డ జాలరి అందులో వస్తువులను అజాగ్రత్తగా ముట్టుకోగా ఒకటి ప్రేలిఆయనకు స్వల్ప గాయాలైనాయి.

స్థానికఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు.

ఏప్రిల్ 11వ తేదీనాడు పోలీసులు రంగలో ప్రవేశించి పెట్టెను, వస్తువులను స్వాధీనపరచుకున్నారు. అదేమిటో వారికి తెలియనందున నౌకాదళం నిపుణులను పిలిపించారు. "ప్యారాచూట్ సంకేతాలు పంపే పరికరం" అని వారు గుర్తించారు.

అది 1964 లో నిర్మాణమైనదని, 1967 వరకు పనిచేస్తుందని దానిపై వ్రాసిఉన్నదికాని అది ఇప్పటికీ బాగానే పనిచేస్తున్నది. దర్యాప్తు సాగుతున్నది.

హిందూ నాగాలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పరచాలని విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 17 (యు. ఎన్. ఐ

ఫిలింగ్ నాగా తెగ వారి నాయకురాలు రాణి గిడాలు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ నాగాలు చైనా నుండి ఎటువంటి సహాయం అంగీకరించబోరని "మా మాతృ భూమిని చైనాకు అమ్మబోవడం లేదు" అని అన్నారు.

రాణిగిడాలు హిందూనాగాల సాయకురాలు వారి ఝిలాంగ్ రాంగ్ ప్రాంతానికి భారత దేశంలో అంతర్భాగంగా ప్రత్యేక పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధానికి మెమొరాండం సమర్పించినట్టు ఆమె చెప్పారు.

విజయవాడ స్టేషన్‌కు శుచిశుభ్రతల షీల్డ్

హైదరాబాదు, ఏప్రిల్ 17 (యు.ఎన్.ఐ)

శుచి శుభ్రతలను పాటించడంలో ఉత్తమ స్టేషన్‌గా విజయవాడ రైల్వే స్టేషన్‌ను ఎంపికచేసి దానికి 1967వ సంవత్సరపు శుచి శుభ్రతల షీల్డ్‌ను బహూకరించారు. విజయవాడ రైల్వే డివిజనల్ వ్యవహారాలను కడు సమర్థతతో నిర్వహించినట్టు నిర్ణయించి దానికి జనరల్ మేనేజర్స్ ఎఫిషియెన్సీ షీల్డ్‌ను పోలాపూర్ డివిజన్‌కు సేఫ్టీ షీల్డును ఇచ్చారు.

సికిందరాబాదులో నిన్న జరిగిన సభలో దక్షిణ-మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వి. టి. నారాయణ ఈ షీల్డులను బహూకరించారు. సభలో ఆయన ప్రసంగిస్తూ రైలు ప్రమాదాలు జరుగకుండా చూడవలసిందని రైలు ప్రయాణాలలో భద్రత ఉంటుందన్న విశ్వాసం ప్రజలలో పెంపొందించవలసిందని సిబ్బందికి విజ్ఞప్తి చేసారు. రైల్వే డివ్యూటీ జనరల్ మేనేజరు శ్రీ టి.ఎ. రావు సభికులకు స్వాగతం చెప్పారు. రైల్వే ఆర్థిక సలహాదారు చీఫ్ అకౌంట్సు ఆఫీసర్ యం. ఎ.హక్రోఫ్ వందన సమర్పణ చేసారు.

కార్మిక సంఘాల ఆదాయ వ్యయాలు

హైదరాబాద్, ఏప్రిల్ 17

1926వ సంవత్సరం కార్మిక సంఘాల చట్టం 28వ సెక్షను కనుసరించి నమోదైన కార్మిక సంఘాలన్నీ, 1967 డిసెంబరు 31వ తేదీలో ముగిసినఖాతాలం డెరు సంవత్సరానికి సంబంధించిన తమ వార్షిక ఆదాయ వ్యయముల వివరాలను, 1927వ సం పు. ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల నిబంధనావళిలోని 18వ నిబంధన నిర్దేశిస్తున్న ప్రకారం 1968 ఏప్రిల్ 30వ తేదీన కానీ అంతకు ముందుగానీ, హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక శాఖలోని కార్మిక సంఘాల రిజిస్ట్రారుకు రెండు ప్రతులలో దాఖలు చేయవలసి ఉంటుంది సంఘం, కార్యకలాపాలను వివరించే ఒక సంక్షిప్త నివేదికనూ సంఘం నిబంధనావళి ప్రతిని కూడా పై వివరాలతో పాటుగా రిజిస్ట్రారుకు దాఖలు చేయవలసి ఉంటుంది

ప్రజావాణి

ఉన్ని సహకారసంఘాల రిజిస్ట్రేషన్

ఆర్యా!

ఉన్ని పారిశ్రామిక సహకార సంఘములు సహకార చట్టముక్రింద రిజిష్టరు కాబడినవి. కొన్ని సహకార సంస్థలు జిల్లా బోర్డుల క్రింద అప్పగించబడినవి. అట్టి సంస్థల కార్యక్రమములు రాజధానికి రాకుండ జిల్లాలోనే చురుకుగా పనులు జరుగుచున్నవి. ఉన్ని సంస్థలను చేనేత సంస్థ ఆధ్వర్యములోకి తీసుకురావడానికి ప్రభుత్వము ఆదేశించినదట మెము రాజధాని నగరములో నా నా అవస్థల పాలగుచు అధికారులు తిరిగిన యెవరు పట్టించుకొనుటములేదు. "దున్న పోతు ఈనవదంటే దొడ్డిలో కట్టెయ్యమంటారు." యీ నాటి ప్రభుత్వ రంగములో పనిచేసే కొందరు! ఒక సంస్థ ఎన్నికలు పూర్తిచేసి ఎనిమిది మాసములు ముగుస్తున్నా సంస్థ విషయమై యెటువెళ్ళకుండ కాగితములు మాత్రము ప్రభుత్వ కార్యాలయాలలో తిరుగుచున్నవి.

సహకారశాఖ మాత్యులు పరిశ్రమల శాఖా మాత్యులు మా విన్నపమును మన్నించి యిట్టి సంస్థలను జిల్లాబోర్డుకు అప్పగించినచో పనులు చురుకుగా కాగల పని ప్రభుత్వమునకు విజ్ఞప్తి.

వి. కొమురయ్య.

కరీంనగరం.

కోరుట్లలో విద్యుచ్ఛక్తి బిల్లులచెల్లింపు ఏర్పాటు

ఆర్యా.

కరీంనగర్ జిల్లాలోని కోరుట్లగ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యం ఏర్పడి చాలాకాలం అగుచున్నది. విద్యుచ్ఛక్తి వినియోగదారులు ప్రతినెలా కరెంట్ బిల్లులు చెల్లించడంలో చిక్కులు ఏర్పడుతున్నాయి. ఈ గ్రామంలో విద్యుచ్ఛక్తి శాఖ ఆఫీసు ఏదీలేదు. బిల్లు కలెక్టరు కాక గ్రామంలో అందరికీ తెలిసే ఏర్పాటు లేకపోవడం వలన కొందరు బిల్లు సొమ్మును బిల్లు కలెక్టరుకు చెల్లించడానికి సాధ్యం కావడంలేదు. చివరకు బిల్లు చెల్లించలేదన్న కారణంగా విద్యుచ్ఛక్తి సరఫరాను ఆపివేస్తారు.

కాబట్టి విద్యుచ్ఛక్తిశాఖ అధికారులు ఇక్కడి ప్రజల ఇబ్బందిని గుర్తించి, బిల్లుల డబ్బు కట్టడానికి ఇక్కడ ఒక ఆఫీసును ఏర్పాటు చేయడమో లేక విద్యుచ్ఛక్తి బిల్లుల సొమ్మును పోస్టాఫీసులో కట్టుటకు తగిన ఏర్పాట్లు చేయడమో ఏదో ఒకటి చేయవలసినదిగా కోరుచున్నాను.

ఒక పౌరుడు

కోరుట్ల

* * *

బాపూజీనగర్‌లో విద్యుద్దీపాలు

ఆర్యా.

ముషీరాబాద్ సమీపంలోగల బాపూజీ నగర్ బస్తీ వీధులలో విద్యుద్దీపాలు లేని కారణన అక్కడనున్న ప్రజలకు చాలా యిబ్బంది కలుగుచున్నది ఈబస్తి స్త్రీలు ప్రతిరోజు బీడీలుచేసుకుని కడుపునింపుకుంటారు. ఇంటి లో బీడీలుచేసుకుని కారఖానాలో ఇచ్చివచ్చేటప్పుడు ఆ దారిలో దీపాలులేనందున ఎదురుగుండా వచ్చేమనిషికనపడటంలేదు 18-4-68 రాత్రి ఒక దుస్సంఘటన జరిగినది. ఒక గర్భిణిస్త్రీకి సైకిల్‌తగిలి రెండుగంటలు బూర్పోయినది ఇలాంటివి ఎన్నో ప్రతిరోజు జరుగుచునేయుంటాయి. కావున పై అధికారులు తగుచర్యలు గైకొనాలని ప్రార్థించుచున్నాము.

ఎమ్. అనసూయ
పార్వతి
శంకరమ్మ

హైద్రాబాద్

* * *

కొత్తూర్ గ్రామస్థులో చక్కెర కొరత

ఆర్యా!

మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ తాలూకాయందలి కొత్తూర్ గ్రామంలోని ప్రజలు చక్కెర కొరకు చాలా ఇబ్బందులు పడుచున్నారు. మా గ్రామమునకు కనీసం నాల్గువేలమంది చక్కెర లేనందువలన ప్రజలు ఇక్కట్లు చెప్పనలవిగాదు మా గ్రామమునకు ప్రతివారం బస్తా చక్కెర మంజూరివున్నదికాని కంట్రోలు దుకాణాలాండ్లనడిగినచో చక్కెర మంజూరి లేదని చెప్పుచున్నారు మా గ్రామమునకు చక్కెర మంజూరి కొరకున్నదా లేదా మాకు తెలియదు ఒకవేళ చక్కెర మంజూరి నిజముగా లేకున్నచో అధికారులు మా గ్రామమునకు ప్రతివారం చక్కెర సక్రమముగా మంజూరిచేసి మా గ్రామ జనులకు కంట్రోలు ధరలకు చక్కెర లభించేటట్లు చూడాలని మనవి చేసుకొనుచున్నాము.

గ్రామ ప్రజలు

కొత్తూర్

నేర నిరోధనలో పోలీసులకు సహకారం

ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17

నేరాలను నిరోధించడంలో, నేరస్థులను కనుగొనడంలో, శాంతి భద్రతల పరిరక్షణ కృషి లో మా పోలీసులకు తోడ్పడాలని ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

నేరనిరోధ జాతీయ వారోత్సవాలను నిన్న ఇక్కడి ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా విజ్ఞప్తి చేసారు, ఈ సందర్భంలో జరిగిన సభకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పింగిలి జగన్మోహనరెడ్డి అధ్యక్షత వహించారు

ప్రజలసహాయ సహకారాలు లేనిదే నేరాలను పోలీసులు నిరోధించలేరనీ, అదేవిధంగా పోలీసులు కూడా ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి,

ఉమ్మిడ్ ట్రేడర్స్

గాస్ అండ్ ఎలక్ట్రిక్ వెల్డింగ్ అండ్ కటింగ్ మెటీరియల్స్

6-1-612, ట్రూప్ బజార్ హైదరాబాద్-ఆ.ప్ర. ఫోన్ : 61442

2140, హాల్ వీధి మహంకాళి ఆలయంరోడ్ సికింద్రాబాద్-3 ఆ.ప్ర. ఫోన్ : 76840

వివాహములకు ప్రత్యేకమైన నూతన స్టాక్

ఇండియాలోని అన్ని కేంద్రాల నుండి వచ్చిన అందమైన

చీరెలు:

వివిధ రకముల ధరలు

నీలకంఠ దాలకిష్టయ్య

పట్టుల దుకాణం, కోఠి, బ్యాంక్ వీధి సుల్తాన్ బజార్, హైదరాబాద్ ఫోన్ : 43204

(A.A.)

వివాహాలు — పండుగలకు కొత్తగా వచ్చాయి

బనారస్, కంచి, ధర్మవరం, వెంగుళూరు

సిల్కు చీరలు

వెంకటరమణ బనారస్ సిల్క్ హౌస్

గద్వాల్ షాపు

3-2-100, జనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్ : 78548



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండర్ నోటీస్

దిగువ తెల్పిన పనులకు 29-4-68 మధ్యాహ్నం 3-00గంటలవరకు దిగువ తెల్పినవారిచే సీల్డు టెండర్లు తీసుకోబడును.

వ.సం.	పనిపేరు	స్పెసిఫికేషన్ వివరం
1.	నిజామాబాద్‌లో ఆర్.సి.సి. పోల్స్ తయారుచేయుట	నిజామాబాద్ 2/68
2.	కామారెడ్డిలో ఆర్.సి.సి.పోల్స్ తయారుచేయుట	నిజామాబాద్ 3/68
3.	నిజామాబాద్‌లో హెచ్.టి. అండ్ ఎల్.టి. క్రాస్ ఆర్మ్స్ ఫాబ్రికేషన్	నిజామాబాద్ 4/68

టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకం చేసినవారి కార్యాలయం నుండి 28-4-68 సాయంత్రం 9-00గంటలవరకు, నిజామాబాద్, డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్/అప్రెంటిసెస్ వారిపేర, కాష్ డిమాండ్ డ్రాఫ్టు ద్వారా రూ: 5-10లు చెల్లించి పొందవచ్చును. పరిస్థితుల్లోను టెండరు డాక్యుమెంట్లు ఖరీదు తిరిగి చెల్లించరు. టెండర్లు హాజరు కాదలచిన టెండరుదారుల సమక్షంలో 29-4-68 సాయంత్రం 4-00 గంటలకు తెరువబడును.

ఫోన్ నెం: 291-నిజామాబాద్

(సం) సయ్యద్ ఇబ్రహీం
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్
ఆపరేషన్; ఎ.పి.ఎస్.ఇ. బోర్డు
నిజామాబాద్

అదేమిటి? అంతా కొత్త! అతిచౌక!!



రేడియో? కాదు

ఎమర్జెన్సీ లైట్ యూనిట్? కాదు అయితే ఏమిటి?

ఏర్ కూలర్? కాదు ?

ఈ పజిల్‌ను కొద్ది రోజులు అపరిష్కృతంగా వుండనివ్వండి

(IZRA)

దక్షిణ భారత దేశంలో పర్యటించండి

బస్సులలో దక్షిణ భారతదేశ పర్యటనలకు ఏర్పాట్లు చేయబడినవి. రెండు వేరు వేరు మార్గాలలో యీ పర్యటనలు నిర్వహింపబడుతాయి. ఒక్కొక్క మార్గంలో పర్యటనకు 16 రోజులు పట్టుతుంది. ఈ పర్యటనలు 1968 మే 16 వ తేదీన హైద్రాబాదునుంచి ప్రారంభమవుతాయి. ఒక్కొక్క మార్గంలో పర్యటించడానికి ఒక వ్యక్తి భోజన, వసతి చార్జీలతో సహా రూ. 450 లు అగుతాయి.

పేరొందిన ప్రాంతాలను, పుణ్యక్షేత్రాలను, చారిత్రక ప్రదేశాలను మరియు సినిమాలను మీరు దర్శించవచ్చు.

మార్గం-1 (ముఖ్యప్రదేశాలు)	మార్గం-2 (ముఖ్యప్రదేశాలు)
బెంగుళూరు	తుల్జాపూర్
మైసూరు	షోలాపూర్
ఊటీ	పండర్‌పూర్
కొచ్చిన్	బీజాపూర్
తిరువేంద్రం	హంపీ-తుంగభద్ర
కన్యాకుమారి	కాలికట్
రామేశ్వరం	ఊటీ
మదురై	మైసూర్
పుదుచ్చేరి	బెంగుళూరు
మద్రాసు	హార్సీలీహిల్స్
తిరుపతి	తిరుపతి

సీట్లు రిజర్వు చేయించుకోవడానికి అఖరిరోజు 5-5-68. ఈ బస్సులలో పర్యటించి ఇతర రాష్ట్రాలలోని తోటి ప్రజలను కలుసుకోండి.

రిజర్వేషన్లు, యితర వివరాలకు

"రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం, ముకరంజాహిరోడ్డు, హైదరాబాదు" నుండి పొందవచ్చు.

టెలిఫోన్ నెం. 42281, 48282, 51513) లేదా మీజిల్లాలోని జిల్లా జనసంబంధ అధికారినిగాని, జిల్లా జనసంబంధ అధికారినిగాని సంప్రదించండి.

జన సంబంధ శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

మానికొండ గ్రామంలో జనం పట్టుకొని కొట్టగా ఒకని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
విజయవాడ, ఏప్రిల్ 17

గతంలో పదిసార్లు జైలుశిక్షలు అనుభవించిన పాత నేరస్తుడు ఇందులి విల్సన్ అనే పాతిక సంవత్సరాల యువకుని కట్టెలమోపు దొంగిలించాడన్న ఆరోపణపై మానికొండ గ్రామంలోని ఐదుగురు వ్యక్తులు కొట్టగా అతనుతీవ్రంగా గాయపడి మృతిచెందాడు.

ఈ సందర్భంలో పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసారు.

విల్సన్ నిన్న మానికొండ గ్రామంలోని ఒక ఇంటిలో దొంగతనం చేస్తుండగా ఇంటి యజమాని కుమారుడు వానిని పట్టుకొన్నాడు. విల్సన్ తనను పట్టుకొన్న వ్యక్తిని రాయితో కొట్టి పారిపోయాడుగా ఇంటి బయటగల ఉండే ఐదుగురు వ్యక్తులు వానిని వెంటాడి పట్టుకొని కొట్టారు. అతడు తీవ్రంగా గాయపడ్డాడు గాయాలకు లోనైన విల్సన్‌ను కంకిపాడు పోలీసు స్టేషన్‌కు తీసుకొనివెళ్లగా పోలీసు అధికారులు వానివద్ద వాజ్మూలము తీసుకొన్నారు. తర్వాత విల్సన్ మృతిచెందాడు. విజయవాడసబ్‌కలెక్టర్ నిన్న, ఈరోజు పంచనామాజరపారు విజయవాడ గ్రామీణ ప్రాంతం(శాంతిభద్రతల) పోలీసు సూపరింటెండెంటు ప్రభాకరరావు సంఘటన జరిగిన స్థలానికివెళ్లి ఇద్దరిని అరెస్టు చేసారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం శాసనమండలి సభ్యుడులప్పిగట్ల జోసెఫ్ శాసనసభ్యుడు శ్రీ వి. భాస్కరరావు నిన్న మానికొండ గ్రామానికి వెళ్లారు.

నాగార్జునసాగర్‌కు మరో కోటి రుణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి అయే ఖర్చుభరించేందుకు ప్రస్తుత సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ కోటి రూపాయలు అప్పు మంజూరు చేసింది. 1955-56నుంచి ఇప్పటివరకు భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టు నిమిత్తం అప్పు రూపేణా మొత్తం రూ.139,16 40,839.లు సహాయం అందచేసింది. ఇది 30 సంవత్సరాలతో తీర్చవలసిన రుణం దీనిపై సాలుకు 5 3/4 శాతం వడ్డీ ఉంటుంది. 11 సంవత్సరాల తర్వాత 20 సాలుసరి సమాన వాయిదాలలో ఈ అప్పు తీర్చవలసి ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు మూలంగా ప్రయోజనం కలిగే ప్రాంతాలలో అభివృద్ధి పన్ను విధిస్తుంది. అలా వచ్చే ఆదాయం ఈ అప్పు తీర్చడానికి వినియోగించడం జరుగుతుంది.

రిక్రూట్మెంటు

హైదరాబాద్, ఏప్రిల్ 17

సైనిక, నౌకాదళాలకు రిక్రూట్మెంటు జరిపే నిమిత్తం రిక్రూట్మెంటు బృందం వారు దిగువ కార్యక్రమం ప్రకారం పర్యటిస్తారు.

పాడ్‌నగర్-మే 6 జడ్చర్ల-మే 7, గద్వాల-మే 8, ద్రోణాచలం-మే 9, వనపర్తి-మే 10.

సర్వాయిపల్లిలో బాలుని హత్య

హైదరాబాద్, ఏప్రిల్ 17 యు.ఎన్.ఐ

కర్నూలుజిల్లా సర్వాయిపల్లిగ్రామానికి చెందినవి. బాలగురప్ప అను బాలుని గత ఆదివారంనాడు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి మరి ఆరుగురు కొట్టిన ఫలితంగా అతను గాయపడి మృతి చెందినట్టు నేడు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి వార్త అందింది.

బాలునిపై దౌర్జన్యం జరిపిన వ్యక్తులు కర్రలు, కత్తులుఉపయోగించినట్టు వార్త తెలిపింది.

విదేశాంగ శాఖ కార్యదర్శితో టెల్స్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (పిటిఐ)

అమెరికారాయబారి చెస్టర్ బౌల్స్ విదేశాంగ కార్యదర్శి టి.ఎన్. కౌల్‌తో కలుసుకుని చర్చలు జరిపారు.

అమెరికా, ఉత్తర వియత్నామ్‌ల చర్చలకు స్థలాన్నిగురించి వారుచర్చించినట్టు తెలుస్తున్నది.

నిజంగా, ఈ మోటారుకు ఎడ్వర్టయిజ్‌మెంటే అవసరంలేదు



ఏమంటే దాన్ని తయారుచేసింది ఏఇఐ

ఆ పేరు చెప్తేనే చాలా. ఇంకేమీ చెప్పక్కర్లేదు. ఏఇఐ, ప్రపంచంలోకల్లా నాణ్యమైన మోటార్లను తయారుచేసేవారు, సమర్పించునవి. ¼ నుండి 200 హా.ప. వరకు వున్నాయి. కోరినవి ఎంచుకోండి. స్క్విర్రల్-కేజ్, స్లిప్-రింగ్, ప్రొటెక్టెడ్, డ్రిప్-ప్రూఫ్, టోటల్లీ-ఎన్‌క్లోజ్‌డ్-ఫ్యాన్-కూల్డ్ మోటార్లున్నాయి.

ఏఇఐ మోటార్లు రాటికి పోటీకి బాగా తట్టుకుంటాయి. బిల్ట్-ఇన్ రిలేస్ రకం మోటార్లు మీ ప్రత్యేకఅవసరాన్ని తీరుస్తాయి. వివరాలు తెల్పుటందుకు ఈ దిగువ కూపన్‌ను పూర్తిచేసి మాకు పంపండి.

AEI-4/68 TEL

AEI

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో మరుపలేని పేరు
ఎసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిడ్
13, రాజేంద్రనాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
ఇతర ఆఫీసులు: బెంగుళూరు, బొంబాయి, మెదరాసు, కోయంబత్తూరు, హైదరాబాదు, ఎలహంక, కాన్పూర్, నాగపూర్, న్యూ ఢిల్లీ

ఏఇఐ స్టార్టర్లు అన్ని ఏఇఐ మోటార్లకు మిక్కిలి శ్రేష్ఠమైనవి.

కూపన్
చీఫ్ అప్లికేషన్స్ ఇంజనీర్, ఏఇఐ (ఇండియా)
పోస్ట్ బాక్స్ 271, కలకత్తా-1
ప్రశ్నల రూపంలోవున్న ఏఇఐ మోటార్ల వివరాలను దయచేసి పంపండి.
పేరు.....
చిరునామా.....
వర్తకపు పేరు.....

ఆంధ్రప్రదేశ్ సోల్ వెల్లింగ్ ఏజంట్—ఎమ్. శ్రీనివాసాచార్య అండ్ కంపెని (హైదరాబాద్ 5463 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3. డిస్ట్రిబ్యూటర్లు: శేఖర్ అండ్ రావు, కాస్మొంటో వీధి, విజయవాడ: కుసుమహారవాణీ ఇంజనీరింగ్ కంపెని, స్టేషన్‌రోడ్, నిడదవోలు. సుందరరాజులు అండ్ కంపెని, గాంధీనగర్ (కోఆపరేటివ్ జ్యూట్ వర్క్స్ వెల్లూరు. బాలం రాజారావు రాజమండ్రి. మోటార్ అండ్ జనరల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొల్లిలి. కపాస్ ఇంజనీరింగ్ కంపెని, జి.ఎన్.టి రోడ్, ఏలూరు. గాంధి మిల్ స్టోర్స్, విజయనగరం. శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్స్, బోస్‌రోడ్, తెనాలి. శ్రీరామా మోటార్ అండ్ జనరల్ స్టోర్స్, గాంధీబజార్, అనంతపూర్. దక్కన్ ఎలక్ట్రిక్ స్టోర్స్ 5-1-756, సుల్తాన్‌బజార్, హైదరాబాద్. వీనస్ అండ్ కంపెని, హైరోడ్, చిత్తూరు.

డిస్ట్రిబ్యూటర్లు: మెసార్సు అండ్ గోపాకు హిందుస్థాన్ డీలర్స్ లిమిటెడ్, కెంపెగౌడరోడ్ బెంగుళూరు-9, ఫోన్ 70972, ఆంధ్రప్రదేశ్ లోని ప్రాంతాలు: తెలంగాణా ప్రాంతం: 5-5-189 సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఫోన్. 43465 అండ్ పూర్వపు ఆంధ్రప్రాంతానికి: రామ్‌గోపాల్ వీధి, విజయవాడ, ఫోన్: 5891.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

మార్పు చేయబడిన చిట్ టెండర్ నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిష్టరైన కంట్రాక్టర్లను ప్రసిద్ధి వహించిన సంస్థలను పనులు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ప్రతి దానికి నిర్ణయమైన సరిలో సా॥ 3 గం॥ వరకు హైదరాబాదు ప్రధాన స్థానం గాగల మెటీరియల్ సర్కిల్ ఆర్. అండ్ బి. పి. డబ్లు. డి. సూపరింటెండింగు ఇంజనీరు గారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 3-30 ని॥ లకు టెండరు తెరువబడును. టెండరుల అధికార ప్రతినిధులు హాజరు అగుటకు అనుమతి చబడును.

1	2	3	4	5	6	7	8	9	10
క్ర. సం॥	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ వాయు సమయములో చెల్లించవలసిన (సెక్యూరిటీగా) మొత్తం	పని పూర్తి చేయు కాల పరిమితి	టెండరు పత్రములు ధర అమ్మకపు పన్నుతో సహా	టెండరు స్వీకరించు తేది	టెండరు అమ్మకపు తేది	టెండరు కొరకు అప్లికేషన్ స్వీకరించు తేది
1.	కరీంనగర్ జిల్లా-జగిత్యాల్-ధర్మపురి లో [illegible] రిటైనింగ్ వాల్స్ డ్రైస్ [illegible] ప్రకోపెడ్ [illegible] తో మరియు సిల్ కోటింగు ప్రకోటెడ్ కోసు స్యాండుతో క.మీ.% నుండి 1% వరకు చేయుటకు.	లంపం.	రు: 7,200/-	7 1/2% పనూలు మరియు ASD కొరకు FSD చేయబడును.	ఒక సంవత్సరం	రు.10-20	26-4-68	24-4-68 నుండి 25-4-68 వరకు	29-4-68
2	-డిటో-క.మీ. 1% నుండి 2 6/7 వరకు చేయుటకు.	లంపం.	రు:12,000/-	డిటో	డిటో	రు.10-20	26-4-68	డిటో	డిటో
3.	కరీంనగర్ జిల్లా-ధర్మపురి రాయపట్నం రోడ్డు పై రిటైనింగు వాల్స్ డ్రైస్ [illegible] ప్రకోపెడ్ [illegible] తో మరియు సిల్ కోటింగు ప్రకోటెడ్ కోసు స్యాండుతో క.మీ. 2 6/7 నుండి 3 4/5 వరకు చేయుటకు.	లంపం.	రు: 6,800/-	డిటో	డిటో	రు.10-20	26-4-68	డిటో	డిటో

పైన పేర్కొనబడిన పనులకు సంబంధించిన స్పెసిఫికేషన్లు, టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకము పన్నులతోసహా ఏ దేని చేతనైనా తీసుకొనగలరు. బ్యాంకులోగాని ఈ దిగువ ముద్రితముతో జమకట్టిన చలానాను దాఖలుచేసి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు వేళలో ప్రతి ఉదయం 10-30 నుండి సాయంత్రము 5-00 గం॥ వరకు పొందవచ్చును.

B — Remittances — Cash remittances C III other remittances — Items adjustable by P.W.D. Offices — C — in favour of Executive Engineer R&B Karcemnagar.

కె. క్రిష్ణ మోహన్ రావు
సూపరింటెండింగ్ ఇంజనీర్
(ఆర్. అండ్ బి.) మెటీరియల్ సర్కిల్ హైదరాబాద్

BLUE STAR Dri-Kool Bottle Cooler



To cool bottled beverages and aerated waters. Operates dry.

BLUE STAR

BLUE STAR ENGINEERING CO.(BOMBAY)PRIVATE LTD.
7-1-21 Begumpet, Hyderabad 16

Dealers
EMSON ENGINEERING CORPORATION
142 Rad[illegible] Road Secun[illegible]

చెకోస్లావేకియా చలన చిత్రోత్సవం

1968 ఏప్రిల్ 12 నుండి 18 వరకు

చిత్రాణి టాకీస్

రాణిగంజ్, సికింద్రాబాద్

18-4-1968 నాటి ప్రదర్శనం

కథాచిత్రం: "షాప్ ఆన్ ది మెయిన్ స్ట్రీట్"

1965 చెకోస్లావేకియా స్టేట్ బహుమతి 1966 ఆస్కార్ బహుమతి

మరియు అనేక అంతర్జాతీయ బహుమతులు పొందిన చిత్రం

డాక్యుమెంటరీ చిత్రం:-బ్లిస్ ఆఫ్ లా

మాంటివిడియోలో-1967 సంవత్సరం అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో

ప్రథమ బహుమతి పొందిన చిత్రం

ఆటల-సమయాలు: 3-00, 6-30, 9-30

ప్రవేశ రుసుము:

రు. 29-0; రు. 2-00; రు. 1-40; రు 0-80

జనసంబంధ శాఖ,

హైదరాబాద్-ఆ.ప్ర

నేడే చూడండి! నేడే చూడండి!!

అన్నపూర్ణావారి

ఇద్దరు మిత్రులు

నిర్మాత: డి. మధుసూదనరావు దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

నాగేశ్వరరావు, గుమ్మడి, రాజసులోచన, ఇ. వి. సరోజ వగైరా

అలంకార్-సికింద్రాబాద్ అప్సర-లాల్ దర్వాజ

రోజూ ఆటలు: 2-30, 6-00, 9-30 నవయుగ

ఆఖరు 3 ఆటలు మాత్రమే

దీపక్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-00, 9-30

అమరం అర్జున వారి **తల్లి ప్రేమ**

పద్మశ్రీ ఎన్. టి. రామారావు, సావిత్రి, రామమోహన్, కాంచన, భాగ్యభూషణం, ఛాయాదేవి

నె లె క్టు-జొన్నలాడ

రోజూ 3 ఆటలు: 2 30, 6 00, 9.30.

జి. ఆర్. టాకీస్-హనుమకొండ -పూర్ణా రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!



బసంత్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30

శ్రీ దుర్గాకళామందిర్-వరంగల్

---

5 వ సంయుక్త వారం

ప్రేక్షకులకు గమనిక:

థియేటర్ల వద్ద "శ్రీ వీరాంజనేయస్వామికి" ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పూజలు జరుగుచున్నవి. ప్రతి భక్తుడు పూజను తిలకించి, సిందూరం ధరించవచ్చును. వీరాంజనేయునికి కానుకలు సమర్పించదలచే వారు సీలు చేసిన హుండీలో వుంచవచ్చును.

మహిజా ఫిలిమ్స్

వీరాంజనేయ

సాగర్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: ఉ: 2.00, 6 00, 9.30

లక్ష్మి వరంగల్ శ్రీనివాస్ మహల్ కుమ్మరిపాల

—వాణి రిలీజ్

Printed by K. R. Partabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E. Editor: Gora Sastry.

రాజేశ్వర్-(సికింద్రాబాద్)

నేడే చూడండి

ఉదయం 11-00 గం.

శాంత (తెలుగు)

కా:- యన్.టి. రామారావు, గుమ్మడి, రేలంగి, అంజలీ. కృష్ణకుమారి, గిరిజ వగైరా

రేపటి నుండి: దేశద్రోహులు తెలుగు

అంజలి

నేడు ఉ. 10-30 ప్రత్యేక ఆట

ప్రచండభైరవి

శాంతారావు, రాజసులోచన

రేట్లు: రు. 0-50. 1-00. 1-40, 1-80

రేపటి నుండి "భక్తపోతన"

RAHAT MAHAL

ఫోన్ 32647

నేడే చూడండి

MGM De LAURENTIIS PRESENTS

RUSH THE GIRLS & MAKE THEM DIE

A COLUMBIA PICTURES RELEASE

TECHNICOLOR

మిచెల్ కోనర్స్, దర్శిప్రావిన్, రఫ వల్లాన, మార్గరిట్ బి.

ఆటలు: 3-30, 6-30, 9-30.

విజయవంతమైన 6వ సంయుక్త వారం

అశోక్ హైద్రాబాద్ అంజలి సికింద్రాబాద్

మరియు

రామా మోహన్ సుందర్

వరంగల్ నిజామాబాద్ ఖమ్మం

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

గమనిక: కాంప్లి మెంటరీలు రెల్ల రేవరు

ఉపా ఫిలిమ్స్ రిలీజ్

10వ సంయుక్త వారం!

పి. ఎస్. వి. ఫిలిమ్స్ వారి

ఆద్మీ

(ఈస్ట్‌మన్ కలర్)

దిలీప్ కుమార్, సహీదా రెహమాన్, మనోజ్ కుమార్ సిమి, మోహన్ ఛోటి, ఉల్లాస్, అగా, ప్రాణ్

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ సంగీతం: నౌషాద్

ప్యాలెస్ హైదరాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 3 00 6-15, 9-30

10 వ వారం

అప్సర తీరందాజ్ భారత్

పారంగాబార్ గుల్బర్గా వాడేడ్

—విజయ రిలీజ్

నాగార్జునసాగర్ వద్ద మరో ట్రాన్స్‌ఫార్మర్ యూనిట్ పని ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18

నాగార్జున సాగర్ డామ్‌వద్ద రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు ఏర్పాటు చేసిన 100-130 కిలోవాట్ల ట్రాన్సు ఫార్మర్‌కు చెందిన రెండవ యూనిట్ నిన్నటి నుండి పనిచేయడం ప్రారంభించింది.

కొత్తగా ఏర్పాటైన ఈ యూనిట్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని తాడేపల్లి హైదరాబాదు ప్రాంతాలకు సరఫరా చేస్తారు.

కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిని శ్రీశైలం మీదుగా కర్నూలుకు నేరుగా సరఫరా చేయడమవుతుంది.

కంచికచర్ల కేసు

(1వ పేజీ తరువాయి)

నిండిపోయింది. ఈ హింసాకాండను చెక్కుమంది ప్రజలు గుంపులుగాచేరి తిలకించారు, బట్టలు తగులపడిపోయిన తర్వాత కోటేశు దిగంబరుడుగా గోచరించాడు. మొదటి ముద్దాయి తన కండువాను వానిపై కప్పి పారిపోయినాడు. ముద్దాయిలలో ఒకరు ఆదెమ్మి తగులపడిన పశువులకొట్టం కొరకంచులను లాగివేసి ఇత్తడిసామానులను వెంటతీసుకొని వెళ్ళింది. మంటలవల్ల గాయపడిన కోటేశు చికిత్స నిమిత్తం ఒక ప్రైవేటు ఆస్పత్రి పైపునకు పరుగెత్తుకొని వెళ్ళాడు అప్పుడు ఆస్పత్రి మూసి ఉన్నకారణాన గవర్నమెంటు ఆస్పత్రికి గాని పోలీసులవద్దకుగాని వెళ్ళవలసిందని అక్కడఉన్న ప్రాసిక్యూషన్ రెండవ సాక్షి వానికిసలహా ఇచ్చాడు. తర్వాత వానిని రిక్షాలో కూర్చోపెట్టి పోలీసు స్టేషన్‌కు తీసుకొనివెళ్లారు, ఈసంఘటన గురించి స్టేషన్‌కైటరుకుతెలియచేయగా అతను కోటేశువద్ద స్టేట్‌మెంటు తీసుకొని వానిని సందిగామలోని గవర్నమెంటు ఆస్పత్రిలోచేర్చారు. మర్నాడు వానిని విజయవాడ ఆస్పత్రికి పంపారు. ఫిబ్రవరి 26వ తేదీన హరిజనయువకుడు కోటేశు మృతిచెందాడు. కాలిన గాయాలవల్ల అతను మృతిచెందినట్టు పంచనామాలో నిర్ధారణచేసినట్టు ప్రాసిక్యూషన్ కథనం.

ఎలకుర్రులో శైవ మహాసభ

ఎలకుర్రు, ఏప్రిల్ 17

స్థానిక శ్రీభ్రమరాంబా చెన్నమల్లేశ్వరస్వామివారి దేవాలయములో ద్వితీయ శైవమహాసభ జరిగినది. శ్రీ కాశీనాథుని బుచ్చయ్య అయ్యవార్లు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ తూములూరి శ్రీరామశర్మగారు దైవప్రార్థన చేసినారు. శ్రీ శైలము పుణ్యక్షేత్రములలో ఒకటియనియు, శైవము ప్రాచీనమతమనియు, అందు శైవీయ నిర్మాణము శైవులకు శ్రేయోదాయకమనియు, దానికెల్లరు తోడ్పడవలసినదనియు అధ్యక్షులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ శైవసిద్ధాంతాధ్యక్షులగు శ్రీ ఇ వటూరి సానందాచారాధ్యులు శైవసిద్ధ నిర్మాణావశ్యకతను గురించి విపులముగా వక్కాణించిరి.

శ్రీ యుతులు చిట్టిపురుబోయ సోమయాజులు, కోగంటి దుర్గామల్లికార్జునరావు శివభక్తిని గురించి ప్రసంగించారు. శ్రీ తూములూరి శివరామబ్రహ్మశాస్త్రి వందన సమర్పణము చేసారు.

సహకార సంఘం ధనం దుర్వినియోగ నేరంపై ఆరునెలల శిక్ష

సంగారెడ్డి, ఏప్రిల్ 17

మెదక్ సర్కిల్ మల్లారం బహుళార్థసాధక సహకార పరపతి సంఘాధ్యక్షుడు బి. ప్రభావరెడ్డికి సంఘధనం 832 రూపాయలు దుర్వినియోగ పరచినందుకు సిద్దిపేట మున్సిఫ్ మేజిస్ట్రేటు ఆరునెలల శైలు శిక్ష విధించారు.

భద్రాచలంలో వేద పాఠశాల

భద్రాచలం ఏప్రిల్ 17 (పి. టి. ఐ.)

శ్రీ విల్లి బుత్తూరు వానమామలై పీఠాధిపతి శ్రీమాన్ రామానుజ జియ్యర్ స్వామి సూచన ప్రకారం ఇక్కడ సంస్కృత వేద పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్టు దేవదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ కె వాసుదేవరావు చెప్పారు.

ఆకాశవాణి

శుక్రవారం ఏప్రిల్ 19

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిమీలో సై)

[62.50 మీ (4800 కిమీలో సై)

ఉ॥ 6-30 నుండి 7-45 వరకు]

(42-02 మీ 7140 కిలోసై)

ఉ॥ 8-00 నుండి 8-30 వరకు

(30.86 మీ. 9720 కిలోసై)

మ॥ 12-30 నుండి 2-30 వరకు

(62-50 మీ 4800 కిలోసై)

సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

ఉ॥ 6-30 వందేమాతరం మంగళధ్వని కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులోవార్తలు 7-15గాంధీ మార్గము 7-40 స్వరవల్లకి 7-45 స్తుతిమాల 7-55 సూక్తిముక్తావళి8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే) 1-00 వనితావాణి (విజయవాడ నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-55 స్థానిక ప్రకటనలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం 6-50 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 కథానిక 7-30 చిత్రసీమ 7-45 భ్రాంతిపథం (విజయవాడ నుండి కిలే) 8-00 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము (విజయవాడ నుండి కిలే 8-30 లలిత సంగీతం: 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీ నుండి కిలే 9-30 ఎస్.సి హెచ్. సత్యనారాయణగ్రాంతం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

కడప

338.3 (900 కిలోసై)

సా॥ 6-55 నుండి 10-40 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5-55 నుండి రా॥ 11-10

విశాఖపట్నం

322.6 మీ (980 కిలోసై)

సా॥ 5-55 నుండి రా॥ 10-40 వరకు

హైదరాబాద్-బి

288 మీ (1060 కిలోసై)

2-00 వాద్యసంగీత్ మండోలిన్, గిటార్ 2-10 ఉర్దూలోవార్తలు 2-20 సుగంసంగీత్ 2-30 నిస్సార్ హుస్సేన్ ఖాన్; ఖయాల్ 3-00ప్రసార సమాప్తి 7-30పూర్ణకుంభం రూపకం(హిందీ) వి. రామమూర్తి 'రేణు' 8-00నిస్సార్ హుస్సేన్‌ఖాన్; ఖయాల్ 8-30 సుగంసంగీత్: 8-45 రమాపా రూపకం 9-00 చిత్రీపథ్‌పే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమణన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (340 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి 6-50 హార్మోనియం సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15గాంధీమార్గము 7-40 టి.సూర్యనారాయణ; వయోలిన్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 5-55 స్థానికప్రకటనలు 6-00 ఆంగ్లములోవార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 లలిత సంగీతం 6-30 చిత్రతరంగిణి - ఫిల్మ్‌సంగీతం 6-45 తెలుగుపాట 7-00 తెలుగులోవార్తలు 7-15 పంటసీమలు 7-45 భ్రాంతిపథం (హైదరాబాద్ నుండి కిలే) 8-00 సాహిత్యనందిని 8-30 టి. సూర్యనారాయణ వయోలిన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి కిలే 9-30 హైదరాబాద్‌వలె 10-30ఆంగ్లములో వార్తలు 10-35 ఆంగ్లములో ప్రసార సమాప్తి.

బి వో లి

రేపే ప్రారంభం

ఆఖరు రోజు

Hotel

రహత్-(ముషీరాబాద్)

నేడే చూడండి

ఉదయం 11 00 గంటలకు

స్వప్నసుందరి

(తెలుగు)

కా:- ఎ. నాగేశ్వరరావు, అంజలీ శివరావు, వగైరా

రేట్లు: 0-50, 0-80, 1-10, 1-60

కమల్-(హైదరాబాద్)

నేడే చూడండి

ఉదయం 11-00 గం.

రాజమకుటం (తెలుగు)

కా:- యన్.టి. రామారావు, గుమ్మడి, పద్మనాభం, రాజసులోచన కన్నాంబ వగైరా.

ప్రతి రోజు ఉ: 11-00 నుండి 1-00 గంట వరకు

అడ్వాన్స్ బుకింగ్

రేపే ఉదయం 11-30 గంటల ఆటతో ప్రారంభం

ఎ. వి. ఎమ్. వారి

దో కలియాఁ



విశ్వజిత్, మాలాసిన్హా, ఓంప్రకాశ్, మెహమ్మూద్ గీతాంజలి

దిల్ షాద్ హైదరాబాద్ **ఆశా** హైదరాబాద్ **అజంతా** సికింద్రాబాద్

ఏప్రిల్ 19 నుండి 21 వరకు రోజూ 4 ఆటలు:

11-30, 3-00, 6-15, 9-30

లక్ష్మి గుల్బర్గా, లిబర్టీ వాంకిడే, సాదియ బోరంగాబాద్, పిండ్ లాతూర్, సంగమ్ బీదర్

—యునిక్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!

అశేష ప్రజాదరణ పొందుతున్న అసమాన క్రైమ్ చిత్రం

గౌరీ ఆర్ట్ పిక్చర్స్ వారి

సర్కార్ ఎక్స్‌ప్రెస్

నిర్మాత: వై. వి రావు దర్శకత్వం: ఎమ్. కృష్ణన్ పర్యవేక్షణ: ఎస్. భావనారాయణ సంగీతం: సత్యం

నటీనటులు: కృష్ణ, గుమ్మడి, బాలయ్య, రాజబాబు, బొట్టార్కర్, డా. రమేష్, రావికొండలరావు, విజయనిర్మల, విజయలలిత, జ్యోతిలక్ష్మి.

కమల్ హైదరాబాదు **లిబర్టీ** బషీర్ బాగ్ **మనోహర్** సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-30, 9-30

అడ్వాన్స్ బుకింగ్ కమల్‌లో ఆటల సమయాలలో గలదు.

సరోజ్-వరంగల్ పూర్ణా రిలీజ్

రేపే ఉదయం 11-00 గంటల ఆటతో ప్రారంభం

పద్మశ్రీ నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం, కమల్ హాసన్ ఛాయాగ్రహణ నైపుణ్యం ప్రత్యేక ఆకర్షణలతో

సుందర్‌లాల్ నహాత సమర్పించు

రాజ్యం ప్రొడక్షన్స్

"గోవుల గోపన్న"

పద్మశ్రీ నాగేశ్వరరావు, రాజశ్రీ, భారతి, సూర్యకాంతం గుమ్మడి రేలంగి, చలం

ప్రభాత్ హైదరాబాద్ **రీగల్** ఖైరతాబాద్, హైదరాబాద్ **చిత్రాణి** సికింద్రాబాద్

రేపటి నుండి ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: ఉ: 11-00. 2-45, 6-00. 9-30

నవీన్-వరంగల్

అన్ని థియేటర్లలో ఆటల సమయాలలో అడ్వాన్స్ బుకింగ్ గలదు